ప్రకాశం జిల్లా తేదీ:30.08.2022

**వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపీఎస్., గారు**

**కొత్తపట్నం తీర ప్రాంతాలను నిమజ్జనాలు జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ గారు**

**నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అపశ్రుతులు, అవాంతరాలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు**

**నిమజ్జనాలలో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు**

**జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ గారు**

వినాయక చవితి ఉత్సవాల అనంతరం విగ్రహా నిమజ్జనాల దృష్ట్యా జిల్లాలో నిమజ్జనాలు అధికంగా జరిగే కొత్తపట్నం తీర ప్రాంతాలను ఈ రోజు జిల్లా ఎస్పీ గారు పోలీసు అధికారులతో కలిసి సందర్శించి అక్కడ చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సజావుగా సాగిపోయేందుకు వీలుగా తీరంలోని పలు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు తెలియచేసారు.

విగ్రహాల నిమజ్జనాలలో ఎలాంటి అపశ్రుతులు, అవాంతరాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు సంభవించకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జనాలు చేసేలా చూడాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కల్గకుండా గట్టి బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, నిమజ్జన సమయంలో భక్తులు ఎక్కువ లోతుకు వెళ్లకుండా, చిన్న పిల్లలు, మద్యం మత్తులో ఉన్నవారిని సముద్రంలో దిగకుండా చూడాలని, నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, ఫ్లడ్ లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు మొదలైనవి ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జన ప్రక్రియకు పోలీసు శాఖపరంగా అన్ని భద్రత మరియు బందోబస్త్ చర్యలు తీసుకున్నామని, భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసులతో పాటు మెరైన్ పోలీసులను సేవలందిస్తారని, నిమజ్జనాలు జరిగే ప్రాంతాల్లో ప్రత్యేకంగా పోలీసు కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, గజ ఈతగాళ్లను నియ మించి, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచామని, నిమజ్జనాలలో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

వినాయక చవితి సందర్బంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు ప్రతిష్టించుకున్న విగ్రహాలను కాలువలు, చెరువులు, నదుల వద్ద నిమజ్జనం చేసే ప్రాంతాలను ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు ముందుగానే గుర్తించి, అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు.

వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపి ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, మత సామరస్యం కోనసాగించాలని సూచించారు. గణేష్ చవితి, నిమజ్జన ఉత్సవాలలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా ఎస్పీ గారి వెంట ఒంగోలు డిఎస్పీ యు. నాగరాజు గారు, SB DSP బి.మరియాదాసు గారు, ఒంగోలు టు టౌన్ సిఐ యన్.రాఘవరావు గారు, కొత్తపట్నం ఎస్సై కె.మధుసూధన్ రావు మరియు ఇతరులు ఉన్నారు.






BEACH CAFE
BEACH
RESORTS



